గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 16-11-2021

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2021-11-16 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2021-11-17 | 2021-11-18 | 2021-11-19 | 2021-11-20 | 2021-11-21 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 30.0 | 18.0 | 95.0 | 10.0 | 10.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 28.8 | 28.0 | 27.0 | 27.6 | 29.3 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 21.9 | 22.0 | 22.2 | 22.4 | 22.5 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 95 | 95 | 95 | 94 | 93 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 54 | 53 | 60 | 57 | 57 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 6.0 | 6.0 | 6.0 | 5.0 | 6.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 120 | 60 | 340 | 350 | 360 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 6 | 8 | 6 | 5 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ ఒక మోస్తరు నుంచి భారి వర్షం కురిసే అవకాశం ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 27-29 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 21-23 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

అధిక వర్షాలకు పొలాల్లో నిలిచి ఆరిన తర్వాత వరిలో ఉల్లికోడు ఆశించడానికి అనుకూలం. నివారణగా కార్బండిజెం 3 జి. గుళికలు ఎకరాకు 10 కిలోల చొ.న. వెదజల్లుకోవాలి

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుత వాతావరణం వరిలో ఆకుముడత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • నారుమడులలో నీరు నిలిచిన చోట్ల రైతులు మురుగు నీరు బయటకు పోవుటకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలి. పొడి వాతావరణం వున్న చోట్ల పిలక దశలో వున్న వరి పంటలో ఎకరాకు 15 కిలోల యూరియ మరియు 15 కిలోల పోటాష్ ను వెధజల్లుకోవాలి. • పక్వ దశలో వుండి వరి కోతలు చేపట్టవలసిన రైతులు అవకాశాన్ని బట్టి వర్షానంతరం కోతలు చేపట్టడం లేక కోత చేపట్టి కుప్పలు వేసిన పంటను ఒక దగ్గర వేసి ప్లాస్టిక్ శీట్లతో కప్పి భద్రపరచుకోవాలి. • వర్షాలు తగ్గిన తరువాత ఉల్లికోడు ఆశించడానికి అనుకూలం. నివారణగా కార్బండిజెం 3 జి. గుళికలు ఎకరాకు 10 కిలోల చొ.న. వెదజల్లుకోవాలి |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| బ్లాక్ గ్రామ్ | • ప్రస్తుతం వర్ష సూచన ఉన్నందున మినుము మరియు పెసర వేసిన రైతులు, పొలంలో నీరు నిలిచినట్లైతే నిలువ ఉన్న నీటిని బయటకు పంపివేసి, ఒక లీటరు నీటికి శిలీంద్ర నాశనులైన మాంకోజెబ్ 2.5 గ్రా/లీ. నీటికి కలిపి వర్షం లేని రోజున పిచికారీ చేయాలి. • ప్రస్తుతం మినుము మరియు పెసర లో చిత్త పురుగులు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| వేరుశనగ | • అనేక చోట్ల విస్తారంగా వర్షం కురిసినందున పక్వ దశకు వచ్చి ఇంకా కోత చేపట్టని రైతులు తప్పనిసరిగా మొలక రాక ముందే కోత చేపట్టి ఆరబెట్టి నిల్వ చేసుకోవాలి. • అధికంగా కురిసిన వర్షాల దృష్ట్యా నేలలో తేమ ఎక్కువ వున్నప్పుడు వేరుశనగ విత్తడం వలన మొలక కుళ్ళు ఏర్పడి నష్టపోయే అవకాశం వుంది. కనుక రబీ వేరుశనగ విత్తుటకు డిసెంబర్ మొదటి పక్షం వరకు సమయం ఉన్నందున రైతులు పంట విత్తుటకు సరైన పరిస్థితులు వున్నప్పుడు విత్తుకొనవలెను. |
| కంది | • ప్రస్తుతం కంది మరియు ఇతర అపరాలలో మొగ్గ దశ మొదలయ్యే అవకాశం ఉన్నందున మారుకా మచ్చల పురుగు, శనగ పచ్చ పురుగు మరియు ఇతర కాయ తొలుచు పురుగులు ఆశించకుండా గ్రుడ్డు దశలోనే వేప నూనె 5 మి.లీ. + 1 గ్రా. సబ్బు పొడి (లేక) 5 శాతం వేప గింజల కషాయం (5% NSKE) (లేక) క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. + డి.డి.వి.పి. 1 మి.లీ./లీ. నీలికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| టమోటా | ప్రస్తుతం టమోటా పంటలో ఆకు మాడు తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా ప్రోపికోనజోల్ 1 మి.లీ. (లేక) క్లోరోథలోనిల్ 2 గ్రా. (లేక) మాంకోజెబ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |

## ఇతరులు (మట్టి/భూమి తయారీ) ప్రత్యేక సలహా:

| ఇతరులు (మట్టి/భూమి తయారీ) | ఇతరులు (మట్టి/భూమి తయారీ) ప్రత్యేక సలహా |
|---|---|
| సాధారణ సలహా | నారు మడులలో, ఇప్పుడే నాట్లు వేసిన మరియు ప్రధాన పొలాలలో అధిక వర్షం కురిసి నీరు నిల్వ వున్న చోట్ల వెంటనే ఆ నీటిని పొలం నుండి వెలుపలికి పంపేల చూడాలి. |